**International Journal of Academic Research**
**ISSN: 2348-7666; Vol.4, Issue-11(1), November, 2017**
**Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in**

# చరిత్రలో వాయిద్యాలు

**మెగావత్ ప్రమీల,** ఎమ్.ఎ

ఏ చోటైన విందు విశేషం జరుగుతుందంటే వాయిద్యాల సందడితోనే మొదలవుతుంది. పురాతన కాలంనుండీ ఏ సాంప్రదాయం అయినా వీనులవిందుగా వినోదాన్ని పంచడానికి ఇదే ప్రధాన మార్గం, ఆదిమానవుల కాలం నుండే శబ్దరీతులలో భావప్రకటన చేయడం అలవడింది. నోటితో ధ్వని చేసే స్థితి నుండి వస్తువు ద్వారా ధ్వనిని సృష్టించడాన్ని తెలుసుకున్న మనిషి, దానిలోనే ఎన్నో నూతన ఒరవడులను పూనుకున్నాడు, ఆదిమవాసులు చెక్క కర్రలతో ధ్వని చేయడం ఆరంభించి వాడటినిం వాయిద్యాలుగా మార్చి వివిధ వేళలకూ, పనులకూ తగ్గట్లుగా ధ్వని చేయడం మొదలు పెట్టి ధ్వనిలో ఉన్న విశేషాలను కూడా సంగ్రహణం చేసుకున్నాడు, కానీ ఆదిమవాసుల కాలంనుండి నేటి కాలం వరకూ ఏవిధంగా మార్పులు జరిగాయన్నది ఊహగానాలే తప్ప నిర్థిష్ట కాలమార్పులను ఈ నాటికీ కనుగొనలేక పోయారు. నేటి వాయిద్యాలను సృష్టించడానికి ఇన్ని ఏళ్లు ఎలా పట్టింది అనే విషయంపై ఎన్నో చర్చలు, సర్వేలు, ప్రయోగాలు జరిగాయి, జరుగుతున్నాయి.

వాయిద్యాలకు ప్రస్తుత రూపురేఖలు రావడానికి ముఖ్యకారణం ఆర్యుల ఆగమనమే అని చరిత్రకారులు అంటున్నారు. అప్పటిదాగా ఉన్న సంస్కృతి ఆర్యుల రాకతో ఎన్నో మార్పులు వచ్చాయి. కళ అనే విజ్ఞాన్మ అందరి మనసుల్లో నాటుకుని, వినసొంపైన శబ్దాలను వస్తువుల ద్వారా సృష్టించడం ఒక కళగా పరిచయం అయింది. వాటిద్వారా జీవన ఔన్నత్యాన్ని, నాగరికతను వృద్ధి చేయబడ్డాయి. చరిత్రపుటలలో ఆనాటి ప్రజలు ఉత్సవసందర్భాలలో, పూజాకార్యక్రమాలలో, సంగీత నృత్యాలలో వాయిద్యాలను ఏవిధంగా ఉపయోగించేవారని వివరించబడ్డాయి. వాటి ప్రకారం 4 విధాలైన వాయిద్యాలను మనం తెలుసుకొనవచ్చు. అవి.

1. 'దుందుభి', 'వనస్పతి'గా పేర్కొనబడే డప్పులు
2. 'వన', 'కంద'గా పేర్కొనబడే వీణలు
3. 'నాడి', 'తూనవ'గా పేర్కొనబడే వేణువులు
4. 'అఘటి' వంటి తాళాలు

***డప్పులు, డోళ్ళు :*** వీటిని జంతువుల చర్మాలు, తోళ్ళతో తయారు చేస్తారు. ఇటువంటి వాయిద్యాలను 'అవనద్ధ వాయిద్యాలు' అంటారు. ఒక కర్రనో, చట్రాన్నో తోలుతో కప్పి తయారు చేయడమే వీటిలోని ప్రత్యేకత. వీటికి పుష్కర అను పేరు రావడానికి గల కారణం భరతుని నాట్య శాస్త్రంలో వివరించబడినది.

స్వాతి అను మహర్షి కొలను వద్ద తామరాకులమీద పడుతున్న వర్షం నుండి లయబద్ధం అయిన సంగీతం వినిపించిందట. ఆ మధురస్మృతిని 'విశ్వకర్మ'కు చెప్పిన తను విన్నట్టు వంటి శబ్దాలను పలికించగల వాయిద్యాలు తయారు చేయమని కోరగా 'వనవ', 'దుర్దుర' అను వాయిద్యాలు తయారు చేయబడ్డాయి. పూర్వం డోళ్ళ తయారీ కోసం చెక్కను, మట్టిని ఉపయోగించేవారు. చెట్టు యొక్క కాండాన్ని తొలచి గొట్టంలాగా తయారుచేసి చివరలను చర్మంతో కప్పి వాయిద్యంగా తాయారు చేసేవారు. మొదటిలో వాటిని పెద్దవిగా తయారు చేసి ఒకే వైపు చర్మాన్ని కప్పి దుందుభిగా ఏర్పరచే వారు. తరువాతి కాలంలో నవీనతలు ఏర్పడి చిన్నవిగా చేసి రెండువైపుల శబ్దాలను పలికించగలిగేవిగా ఏర్పడ్డాయి. తరువాతికాలంలో కుమ్మరుల నైపుణ్యంతో 'దుర్దుర'లను కుండవంటి వాయిద్యం, 'తషా' అను మూకుడులాంటి వాయిద్యాలు తయారు చేయబడ్డాయి. మట్టితో తయారుచేయడం వలన స్వల్పకాలమే ఉపయోగపడుతుండడంతో లోహాన్ని కరిగించి వాయిద్యంగా తయారు చేసే ప్రక్రియ ఏర్పడింది. వీటిలో దుందుభి అనేది చాలా కాలం వాడుకలో ఉంది. రాజులు యుద్ధసమయాలలో ఆగమన గాంభీర్యాన్ని తెలియపరచడానికి దీనిని వినియోగించేవారు. అలాగే కర్ర బద్దను కానీ, లోహాన్నిగానీ వంచి చట్రంగా తయారుచేసి చర్మాన్ని బిగించేవారు. దానిని 'తమ్మెట'గా పిలుస్తారు. వీటిని లయ వాయిద్యాలని కూడా పిలుస్తారు.

డోళ్ళ జాతిలో 'భేరి' ప్రముఖమైనది. ఇవి చాలా పెద్దగా తయారుచేయబడి ఉత్సవాలలో అధికంగా ఉపయోగించేవారు. దీని నిర్మాణ పెద్దగా ఉండడం వలన అధిక ధ్వనిని ప్రసరించగలవు. ఈ వాయిద్యం నుండే 'సమరభేరి' వంటి పదాలు ఉద్భవించాయి. డోళ్లలో పెద్ద వానిని ఢోళ్ లేదా ఢక్ అనీ చిన్న వానిని ఢోలక్ అని పిలుస్తారు. ఇకవీటిలోనే మధ్యభాగం సన్నగా ఉండి, ముఖాలవద్ద లావుగా చేయబడి ఉంటాయి. వీటినిట మూడోరకంగా వివరిస్తారు. వీటిని ఇది వరకూ సంగీతకచేరీలలో కూడా వినియోగించేవారు. కానీ నేడు ఇది జానపద, గిరిజన వాయిద్యంగా మిగిలిపోయిధి. ఈ డోళ్ల పుట్టుకపై అనేక దేశాలు రకరకాల ఊహగానాలు వినిపించాయి. సాధారణంగా మనకు డోలు వాయిద్యాలను 'తబల'గా పిలుస్తుంటారు. అది పెర్షియన్ పదం. అలా అని వాటి అభివృద్ధి అక్కడినుంచే వ్యాప్తి చెందిందని చెప్పలేం. తబలా కూడా మనదేశపు తయారీలలో ఒకటి అని చెప్పడానికి ఆధారాలు ఉన్నాయి. ఉత్తర భారతదేశంలో నకారా అనే డోలు కూడా వాడుకలో ఉంది. ఈ నకారాను లంభాడీలు 'నగర' అన్నీ పిలుస్తారు.

**సుషిర వాయిద్యాలుః**

వీటిపై చరిత్రలో సమాచారం మిగతా వాయిద్యాలతో పోలిస్తే చాలా తక్కువ. గాలి ఊదడం ద్వారా స్వరాన్ని పలికించగల పరికరాన్ని సుషిర వాయిద్యాలు ఉంటారు. వీటి ప్రధమ దశకు సంబంధించిన అవశేషాలు చాలా తక్కువగా దొరికాయి. ఇలాంటి వాటిలో కొమ్ము, బూర తప్ప పూర్తి స్థాయి వేణువులు దొరకటడం

చాలా అరుదు. ఆది మానవులు ఈ గాలి వాయిద్యాలను ఏ విధంగా కనిపెట్టగలిగారో తెలియలేదు, అడవిలో దొరికే వెదురుబొంగుకు ఒకవైపు ఊదడం ద్వారా శబ్దం రావడాన్ని గమనించి ఉండవచ్చు. కానీ వీటిలో మానవ ప్రమేయమైన పనిముట్లు చాలా తక్కువ. ఈ విధంగా గాలి ఊదడం ద్వారా శబ్దం రావడం గమనించి ఈల వేసే అలవాట్లుకూడా వచ్చి వుండవచ్చని నిపుణుల అభిప్రాయం. కర్రతో చేసిన వేణువులు వాటి సునిశిత ఆకారము దృష్ట్యా కాలగర్భంలో కలిసిపోయివుండవచ్చు. ఇప్పటిదాకా తవ్వకాలలో మట్టి బూరాలు, ఎముకతో చేసిన బూరాలు మాత్రమే లభించాయి. తరువాతి కాలంలో జంతువుల కొమ్ములనుండి కూడా బకాల్ని తయారు చేశారు. శంఖాన్ని వినియోగించే ప్రక్రియ వీటికన్నా ముందే మొదలు అయ్యాయని చెప్పడానికి ఆధారాలు ఉన్నాయి. ప్రాచీనకాలంలో శంఖనాద శుభసూచకంగా భావించేవారు. నోటికి అడ్డంగా పెట్టుకుని స్వరాలు పలికించే పద్ధతిని వేణువులుగా చెప్తారు. వీటి రంధ్రాలను మూసి ఉంచే క్రమంలోనే అనేక రకాల శబ్దాలు వస్తాయి. కావున దీనిని శాస్త్రీయ సంగీతంలో అధికంగా ఉపయోగించబడుతుంది. ఇది సుమారు 35 సెంటీమీటర్ల పొడవు ఉంటుంది. వీటికి ఊదే రంధ్రాలు వేలితో మూసే ప్రక్రియలోనే మృదువైన శబ్దాన్ని పలికించగల నేర్పరితనంతో కచేరీలలో పాల్గొంటారు.

మన దేశంలో మీట లేకుండా రంధ్రాలను చేతి వేళ్లతో మూసే వాయిద్యాలనే వినియోగిస్తారు. మీటల ద్వారా రంధ్రాలను మూసి వాయించే పరికరాలు పాశ్చాత్యదేశాలలో ఎక్కువ. వేణువులో మనం ఊదే గాలి, కన్న యొక్కఅంచును తాకడం ద్వారా శబ్దం ఏర్పడుతుంది. ఇటువంటి వాయిద్యాలలో శబ్దోత్పత్తికి చలించే పలచని వస్తువుని ఉపయోగిస్తారు. ఈ చలించే వస్తువునే బద్ద లేదా రేకు అంటారు. గాలి వలన కొట్టుకుని ధ్వనించే వాయిద్యాలలో పాములవాని నాగస్వరం ఒకటి. దీనిపై భాగం ఎండిన ఆనవకాయ బుర్రతో తయారవుతుంది. గాలి ఈ బుర్రలోనికి ఊదినపుడు బుర్రకింద అమర్చిన రెండు బద్దల మధ్యనుంచి వేగంగా బయటకు వస్తుంది. వీటి పొర అంచుల యొక్క రాపిడి ద్వారా శబ్దాలు వినిపిస్తాయి. వీటిలో కూడా రంధ్రాలు ఉండేవి, రంధ్రాలు ఉండనివి ఉంటాయి. రంధ్రాలున్న గొట్టనికి వేళ్లతో మూసి, తెరచి వాయిస్తే చలించే గాలి యొక్క పొడుగు, పొట్టి కొలతలు మారి మనకు వేరు వేరు శబ్దాలుగా వినిపిస్తాయి.

నాదశ్వరం మనకు 14వ శతాబ్దం నుంచి వాడుకలో ఉంది. షహనాయ్ 13వ శతాబ్దం నుంచే ఉందని గ్రంథాల్లో పేర్కొన్నారు. వీటికే 'మేళం', 'ఒళగ' లను పేర్లు ఉన్నాయి. ప్రస్తుత హార్మోనియం కూడా ప్రాచీన కాలంలో నోటితో ఊదుతూ స్వరాలు పలికించేదిగా ఉండేదని అంటారు. హార్మోనియంలో తిత్తిని 2, 3 మడతలు మడిచి ఆఖరి మడతను కర్రచెక్కకు అతికించి ఉంచుతారు. దీనిని ఆడించడం ద్వారా బయటిగాలి లోపలికి వేళుతుంది. తిత్తుల్లో ఉండే కన్నాల ద్వారా బయటిగాలి లోపలికి వెళుతుంది. ఆ కన్నానికి ఒక తోలు ముక్క అంటించబడి ఉంటుంది. అది బయటిగాలి లోపలికి వెళ్లేలా చేస్తుంది. కాని లోపలిగాలి బయటకు

వెళ్లనీయదు. బయట కనిపించే ఒక్కొక్క మీటకు లోపల ఒక్కొక్క రీడ్ అమర్చబడి ఉంటుంది. మీటలను నొక్కుతూ తిత్తిని ఆడించడం ద్వారా లోపల ఉన్న గాలిపై ఒత్తిడిపడి మీటల తాలూకు రీడ్లు చలించి ధ్వనిస్తాయి. హార్మోనియం మన రాగసంగీత పద్ధతికి ఏమాత్రం తగదని వాదనలు ఉన్నాయి. ఏధి ఏమైనా హార్మోనియం కూడా అన్నిటివలె బహుప్రాశస్త్యం కలది. ఈ హార్మోనువాయిద్యం నుఁఇఁదే ప్రస్తుత కీబోర్డును తయారు చేయడం జరిగింది.

**తంతి వాయిద్యాలు** : తంతి వాయిద్యాలు ఎన్నో రకాలుగా వివరించబడ్డాయి. వీటిలో చాలారకాలుగా ఉండడం వల్ల వీటిని వర్గీకరించడం కష్టతరమైన విషయం. వీటి గురించి శోధించేకొద్దీ అనేక రకాల కొత్త విషయాలు అవగతం అవుతున్నాయి. వీటిని తయారు చేసే విధానం నుండి, వాయించే పద్ధతుల వరకూ అన్నీ చాలా రకాలు ఉన్నాయి. ఇవి ఎంతో అభిప్రాయలూ కలిగిఉన్నానూ అన్నీ అమోదయోగ్యంగా వర్ణింపబడ్డాయి, ఎన్నో అభిప్రాయం. వీటిని వీణయొక్క వినియోగరకాలను బట్టి మూడు రకాలుగా వర్ణించవచ్చు, మొదటివి రాగాలు, తాళాలు వాయించడానికి కుదరనివి. ఇవి కేవలం శృతి, తాళ గతికోసం ఉపయోగిస్తారు. రెండవ రకం ఒక స్వరానికి ఒక తంతి ఉండేట్లు తయారు చేసినవి. ఇవి పాటలకు కూడా వినియోగించవచ్చు. వీటిని పోలికార్డులు అని కూడా అంటారు. ఇక మూడవరకం చాలా పెద్దది, వీటిలో నాలుగైదు తంతులు ఉండవచ్చు, ఒక్కొక్కతంతితో మనకు కావలసి పాటనో, రాగాన్నో మెట్లున్నవి, లేనివి, విల్లుతో వాయించేవి, సైజులలో కూడా మార్పులు ఉంటాయి.

పూర్వం ఒరిస్సాలోని గిరిజనులు బువాంగ్ అను వాయిద్యాన్ని ఉపయోగించేవారు. ఇవి ఒక మీటరు పొడవున్న వెదురు కర్రకు రెండువంచిన కర్రబద్దలనూ, రెండు కొనలనూ వెదురు కర్రతో బిగిస్తారు. ఈ కర్రముక్కలకు నారతాడుతో కలుపుతారు. ఈ నారతాడును లాగితే వచ్చే శబ్దం ద్వారా సంగీతాన్ని వినిపిస్తారు. వీటిలోనే చిన్న చిన్న మార్పులతో అనేక రకాలైన వాయిద్యాలు వాడుకలో ఉన్నాయి. ఏక్‌తార అనేది ఒకే తంతి గల వాయిద్యం. ఇందులో ఎండిపోయిన ఆనపకాయ బుర్ర ఉండి, ఆ బుర్రలోకి వెదురు గొట్టాన్ని దూర్చడం ద్వారా ఉపయోగపడుతుంది. ఇదే తరువాతి కాలంలో సితార్, వీణలను తయారు చేయడానికి మార్గంగా ఉపయోగపడింది. తంబూర కూడా ఈ కావలో వచ్చినదే. ఇది 16వ శతాబ్దంనుండీ వాడుకలో ఉండేది. తీగలను వేలితో మీటుతూ పాటలు పాడుటకు ఇది సులభంగా ఉండేది. తుంబిఫల అనే ఆనపకాయతో చేయబడటం వల్ల దానికి 'తంబుర' అను పేరు వచ్చిందని భావిస్తారు. వీణకు పూర్వం పది తంతులు కూడా ఉండేవి. వాటిని ముంజ అనే ఒక రకమైన గడ్డితో తయారు చేసేవారు. ఇటువంటి వీణ కాశ్మీర్‌లో ఉండే 'సంతూర్'లా ఉంటుందని సంగీతకారుల అభిప్రాయం.

అన్నింటికంటే అధికంగా సరస్వతీ వీణకు ఎంతో ప్రతిష్ఠ కలదు. దీనిని అన్ని వీణలకు మహారాణిగా

పిలుస్తారు. దీనిలోని అందం దాని సౌష్టవం, అందం, నాద గుణాల వల్లనే కాక రాగం వాయించడానికి అనేక స్థాయిలు ఉండడం, శృతి, తాళాల కోసం తాళ తంతులు ఉండడం అన్నింటిని కలసిన సమన్విత లక్షణం దీనికి ఉంది. దీనిని 17వ శతాబ్దంలో తంజావూరు రాజు అయి రఘునాధనాయకుని కాలంలో తయారు చేయబడిందని చెప్పడం వల్ల దీనిని తంజావూరు వీణ అని కూడా పిలుస్తారు. వీణను వాయించడంలో కూడా అనేక రకాలు ఉన్నాయి. వీణను సాధరణంగా పడుకోబెట్టి వాయించడము ఆంధ్రప్రదేశ్ మరియు మైసూర్ వంటి ప్రదేశాలలో అలవాటు, కొన్ని ప్రదేశాలలో వీణని నిలబెట్టి వాయించడం కూడా జరుగుతుంది. వీటిలో తంజావూరు బాణినే ఎక్కువమంది ఉపయోగిస్తారు. ఇది గౌరవమైన వేగంతో, తొందరపాటు లేకుండా, మనోహరంగా ఉండే విధానమని చెప్తారు. నీరిని ఉపయోగించేవాడే తంతి వాయిద్యాలలో వయోలిన్ మనకు బాగా తెలుసు. దీనికి ముందు సారంగి అను వాయిద్యం వాడుకలో ఉండేది. వీటికే విల్లు వాయిద్యాలని పేరు. అవే కాక ప్రస్తుత కాలంలో వాటిలోనే కొన్ని మార్పులు చేసి పాశ్చాత్యసంగీతంలో కూడా వాడుతున్నారు.

ఈ సంగీత వాయిద్యాల యొక్క ముఖ్యఉద్దేశ్యం సుభకార్యంలోని రమనీయతను తెలియజేయడమే అలాగే అర్ధబావం కాకుండా స్వరాబావాన్ని వ్యక్తపరచడం ఎంతో ప్రమాణికత కలిగిన అంశం. ఇటువంటి అంశాలు కలిగి ఉండడం వలనే వీటిని అన్ని కార్యాలలో ఉపయోగిస్తారు. వీటిపై ఇప్పటి తరం వారికి సరైన అవగాహన లేకపోవడం పాశ్చాత్యరీతులు మన ప్రాచీన సంస్కృతుల నుండే తయారు అయ్యాయి అనేది కాదనలేని అంశం. వీటీ యొక్క శాస్త్రీయ దృక్పతం ప్రస్తుత తరాలకు మింగు పడకపోవడంతో కొత్తదనం పేరుతో గిటార్ వంటి వాయిద్యాలకు విశేష ఆదరణ లభిస్తున్నాయి. ఏది ఏమైన శుభకార్యలకు మంగళ వాయిద్యాలు ఇవ్వగలిగిన అందం మరేది ఇవ్వలేవు అనడం అతిశయోక్తికాదు.

***ఈ వ్యాసంలోని సమాచారం నెట్, సెట్, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వ్రాయడం జరిగింది. ఇది వారికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.***

******